## నూతన కార్యవర్గం



కుర్మ సంఘం అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న బాలయ్య

బడంగ్‌పేట, ఫిబ్రవరి 9 : మహేశ్వరం మండల కురుమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం కురుమ, జిల్లా అధ్యక్షుడు సిద్ధాల దశరథ కురుమ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుల్కం బాలయ్య కురుమ, ఉపాధ్యక్షులుగా పాండు, యాదయ్య, రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా సురేశ్, సహాయ కార్యదర్శిగా కృష్ణ, రాజు, సలహాదారులుగా వెంకటేశ్, ముత్యం, కృష్ణయ్య, మల్లేశ్, బాలరాజు, రాయప్ప, లాలయ్య, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, సురేశ్, సాయిలు గణేశ్ తదితరులను ఎన్నుకున్నారు. సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

## అవార్డులు అందజేస్తాం

రామంతాపూర్, ఫిబ్రవరి 9 : తెలంగాణకు చెందిన పేద రజక విద్యార్థులకు అవార్డులు అందజేస్తామని తెలంగాణ, ఏపీ రాష్ర్టాల రజక విద్యాసేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్ తెలిపారు. ఆదివారం రామంతాపూర్ సంఘం భవనంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు, తల్లి తండ్రులు లేని వారికి ప్రతిభ ఆధారంగా పారితోషికాలు అందజేస్తామన్నారు.

## సుందరీకరణ పనులు చేపడుతాం



కార్పొరేటర్ శాంతికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

ఉప్పల్, ఫిబ్రవరి 9 : చెరువులను సుందరీకరించి పరిసర కాలనీవాసుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్ అన్నారు. నాచారం ఎర్రకుంట పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క పెరిగి దోమలు విపరీతంగా పెరిగాయని, అలాగే ఇదివరకు తొలగించిన గుర్రపు డెక్కను చెరువు కట్టపై వేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక బస్తీ వాసులు ఆదివారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెరువులోని గుర్రపు డెక్కను వెంటనే తొలగించి, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని కోరారు. బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, జీవన్‌కుమార్, అనంతచారి, సయ్యద్ ఇబ్రహీం, సత్తార్, సలీం, రబ్బాని పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు విఫలం

- పోలీసు వ్యవస్థను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- కేంద్రం నుంచి తెచ్చిన నిధులు జీరో
- పెట్టుబడులు తెచ్చానని..
- ప్రకటనలకే అడ్డగోలు ఖర్చు
- దమ్ము, ధైర్యం లేని సీఎం రేవంత్
- నిధులు లేక గాడితప్పిన పాలన
- గుర్రంగూడలో సీసీ కెమెరాలు ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



గుర్రంగూడ గడ్డం ఎన్‌క్లేవ్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 9 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గడ్డం ఎంక్లేవ్ కాలనీలో ఆదివారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ర్టాన్ని శాంతి భద్రతల విషయంలో దేశంలోనే అగ్రగామిగా కేసీఆర్ తీర్చిదిద్దారన్నారు. పోలీసులకు కొత్త వాహనాలతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి చోటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. సీసీ కెమెరాలు మూడో నేత్రంగా పనిచేస్తాయని ప్రజలే స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారన్నారు. షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు రక్షణగా నిలిచారన్నారు. పెట్టుబడులను ఆకర్షించడానికి భద్రత కూడా ఓ కారణమన్నారు. పది సంవత్సరాల కాలంలో నేరాలు అదుపులో ఉన్నాయన్నారు.

**ఫార్మాసిటీ ఉన్నట్టా.. లేనట్టా..**

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులో ఫార్మాసిటీ ఉన్నట్లా లేనట్లా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం 14000 ఎకరాలను సేకరించి పెట్టిందన్నారు. ఫార్మాసిటీని కాదని ఫోర్త్ సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారన్నారు. భూమి ఉన్న తర్వాత భూమి సేకరించవలసిన అవసరం ఏముందన్నారు. కొడంగల్‌లో మరో వెయ్యి ఎకరాలు ఎందుకోసం తీసుకుంటున్నారో తెలియదన్నారు. ప్రభుత్వానికి ఇప్పటివరకు ఒక స్పష్టత లేదన్నారు. కొడంగల్ రైతుల సమస్య పైన ఇప్పటివరకు ముఖ్యమంత్రి పిలిచి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. భూములు ఇవ్వమని రైతులు చెబుతున్న ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. రైతుల పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.

**రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్..**

కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి నిధులు తీసుకురాలేని దమ్ము ధైర్యం లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వరని అడిగే దమ్ము లేదన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను నిర్మిస్తే లోను తీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టమవుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ , 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా కేంద్రం నుంచి తెచ్చింది సున్నా అన్నారు. ఇలాంటి ఎంపీలు ఎందుకని ఆమె అన్నారు. పాలమూరు రంగారెడ్డి రైతులను రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఆరోపించారు. దావూస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1.76 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చానని మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ప్రకటనలకు అడ్డగోలుగా ఖర్చు చేశారని, నయాపైసా తేలేదని ఎద్దేవా చేశారు.

**కేసీఆర్ కృషి వల్లే అమెజాన్..**

కేసీఆర్ కృషి వల్లనే అమెజాన్ ,ఫాక్స్ ఓగాన్ వంటి కంపెనీలు వచ్చాయన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్, కేటీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి ఇచ్చినంత ప్రాధాన్యత పనులు చేయడానికి ఇవ్వడం లేదని ఆమె ఎద్దేవా చేశారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన పట్టించుకోవడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిధులు లేక పాలన వ్యవస్థ అంతా గాడి తప్పిపోయిందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు ఎండగట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, అశోక్, ముత్యాల కృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా



ఆర్కేపురం, ఫిబ్రవరి 9 : ఆర్కేపురం డివిజన్ ఉద్యమ కారుడు, బీఆర్‌ఎస్ నాయకుడు ముచ్చింతల జగన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భరోసా నిచ్చారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు జగన్‌ను ఆదివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆమె వెంట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, నాయకులు సాజిద్, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలి



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 9 : పేద ప్రజలకు అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ పటేల్ రీజినల్ క్లబ్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు ఈ క్లబ్ అగ్రభాగాన ఉండాలని ఆకాక్షించారు. మానవసేవే మాధవసేవ అనే దానికి ఈ క్లబ్ ఆదర్శంగా నిలువాలని సూచించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను పటేల్ రీజియన్ చైర్ పర్సన్ మిరియాల చంద్రమోహన్, పస్ట్ లేడీ ఆఫ్ రీజియన్ వినయలత దంపతులు మెమోంటో అందజేసి శాలువాతో సత్కరించారు. లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాలను వినియోగించుకోవాలి



మహిళలకు సూచనలు చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, ఫిబ్రవరి 9: మహిళల అభ్యున్నతి కోసం కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా సూచించారు. నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడ, సహభావన టౌన్‌షిప్‌లో మాడిశెట్టి నాగేంద్రయ్య గుప్తా, బూరెల నవీన్‌గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాసవి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే సమాజంతో పాటు కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం వాసవి ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. కుట్టు మిషన్ దాతలు వెంకటేశం, స్వర్ణ కుమారి, నవీన్‌గుప్తా, ప్రసన్న పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, ఫిబ్రవరి 9 : కమలానగర్, నేతాజీనగర్, వీ-గార్డ్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. కమలానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు సరస్వతీనగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, కమలానగర్, వివేకానందనగర్, క్రిష్ణానగర్ పరిసర ప్రాంతాలు, నేతాజీనగర్ ఫీడర్ పరిధిలో నేతాజీనగర్, త్యాగరాయనగర్, మాతలక్షీనగర్, అంబేద్కర్‌నగర్ పరిసర ప్రాంతాలు, వీగార్డ్ ఫీడర్ పరిధిలో వాంబే కాలనీ, మన్సూరాబాద్, విశాలాంధ్ర, రాక్‌టౌన్, బిగ్‌బజార్ వెనుక ప్రాంతం, బాలాజీనగర్ ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం



నాగార్జున స్కూల్ వార్షికోత్సవంలో వేషధారణలతో విద్యార్థులు

చంపాపేట, ఫిబ్రవరి 9: చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ గాయత్రీనగర్ చౌరస్తా సమీపంలోని నాగార్జున మాంటిసోరి ఐఐటీ కాన్సెప్ట్ స్కూల్ 11వ వార్షికోత్సవాన్ని చంపాపేటలోని లక్ష్మారెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అదుర్స్ అనిపించాయి. అనంతరం గతేడాది పదో తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ పాయింట్లు సాధించిన ఆరు మంది విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించి మెమోంటోలు ప్రదానం చేయటంతో పాటు రూ. 10వేలు అందించారు. అనంతరం నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా నైపుణ్యం పెంపొందించాడానికి విద్యార్థులతో భట్టి పట్టించవద్దని, బోధనలో విషయ పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యం ఇవ్వటంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, భావవ్యక్తీకరణ పెంపొందించడానికి తమ విద్యా సంస్థల్లో పలు మెలుకువలతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీహెచ్ సంఘమేశ్వర్ గుప్తా, నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ రజినీ విఠల్ రెడ్డి, సీఏఓ శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్ రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కట్ట రవీందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో యథేచ్ఛగా మట్టి దందా

- అక్రమంగా మట్టి తరలింపు
- మామూళ్ల మత్తులో అధికారులు



టిప్పర్లలో మట్టిని నింపుతున్న జేసీబీలు

కందుకూరు , ఫిబ్రవరి 9. మండలంలో యథేచ్ఛగా మట్టి దందా కొనసాగుతుంది. రాత్రయ్యిందంటే చాలు వందల టిప్పర్లతో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నారు. మండలంలోని 35 గ్రామ పంచాయలతో పాటు అనుబంధ గ్రామాల్లో మట్టి తరలింపు కొనసాగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో మట్టి తరలింపుతో అక్రమార్కులు లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా కేసులు పెట్టి ఫిర్యాదు చేసిన వారి పేర్లను అక్రమార్కులకు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవు. అధికారుల అండదండలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టిని ప్రభుత్వ అసైన్డ్ భూముల నుంచి జేసీబీలు పెట్టి టిప్పర్లలో నింపి తీసుకువెళుతున్నారు. ప్రతిరోజు మట్టి తరలిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ఇల్లు కట్టుకునే వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని ప్రభుత్వ భూములకు చెందిన మట్టిని పోస్తున్నారు. ఇక నల్ల మట్టిని చెరువుల నుంచి ఇటుక బట్టీల వ్యాపారులకు తీసుకు వెళ్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మట్టి దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తప్పుల తడకగా కులగణన



ఎల్బీనగర్‌లో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన తప్పుల తడకగా ఉందని వెంటనే రీ సర్వే చేయించాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ఆరోపిస్తూ ఆదివారం ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబూని నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024లో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే రిపోర్ట్‌లో లోపాలున్నాయన్నారు. రాష్ట్రం మొత్తం జనాభాతో పాటు బీసీల జనాభాను తగ్గించి చూపారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం బీసీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, కుల సర్వే రిపోర్టులను బూత్ లెవల్, వార్డులు, గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, మండలాలు, అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గం పరిధిల్లో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనపై సోషల్ జస్టిస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాలుగు పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. నిరసనకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలిపారు. సోషల్ జస్టిస్ పార్టీ అధికార ప్రతినిధి కొండల్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్న శ్రీ కాంత్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి, యువజన విభాగం అధ్యక్షుడు అనిల్ రజక, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు నరేందర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గోర శ్యాంసుందర్ గౌడ్, బీసీ నేతలు మేడిగ శ్రీధర్, బోయపల్లి శ్రీరాములు గౌడ్, పుష్పగిరి, మారోజు రామాచారి పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు సహకరించాలి



చిరు వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 9 : వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో ఉన్న చిరువ్యాపారులకు పరిసర కాలనీ సంక్షేమ సంఘాలు సహకరించాలని సీఐటీయూ ఎల్బీనగర్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య కోరారు. ఆదివారం రైతుబజార్ సమీపంలో చిరువ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే కాని డొక్కాడని పేదలున్నారని, చిన్న చిన్న వ్యాపారాలతో కుటుంబాలను పోషిస్తున్నారన్నారు. పరిసర కాలనీల సంక్షేమ సంఘాల ఫిర్యాదుతో వారిని అక్కడి నుంచి తొలగించారన్నారు. దీంతో వారి జీవనోపాధి కోల్పోయారని, సుమారు 130 కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మానవతా దృక్పథంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, చిన్న శ్రీను, కోటేశ్వర రావు, జయమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మహిళా గ్రూపు సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల

మలక్ పేట, ఫిబ్రవరి 9: స్వయం సహాయక మహిళా గ్రూపులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగపరచుకొని మహిళలు ఆర్థిక స్వావలంబనను సాధించాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల సూచించారు. పాత మలక్‌పేట డివిజన్‌లోని పద్మా నగర్ కాలనీలో 20 మంది స్వయం సహాయక మహిళా గ్రూప్ సభ్యులకు రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కుటుంబ ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం స్వయం సహాయక గ్రూపు మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలను మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయం కావాలన్నా తాను ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబ పోషణలో పురుషులకు చేదోడు వాదోడుగా నిలబడగలిగినప్పుడే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ స్వయం సహాయక మహిళా గ్రూప్ సభ్యులు డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ నేడు ధర్నా



మాట్లాడుతున్న జిల్లా సీపీఎం కార్యదర్శి యాదయ్య

మన్సూరాబాద్, ఫిబ్రవరి 9: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉందని.. ప్రజా సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదని రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి పగడాల యాదయ్య విమర్శించారు. సీపీఎం పార్టీ హయత్‌నగర్ సర్కిల్ జనరల్ బాడీ సమావేశం పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ పేద ప్రజల నడ్డివిరిచే విధంగా ఉన్న కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సోమవారం పెద్ద ఎత్తున నిరసనలతో పాటు ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టనున్నట్లు హెచ్చరించారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు లేవు.. గిట్టుబాటు ధరల కోసం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు, వ్యవసాయ కూలీలకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనకరంగా లేదన్నారు. తెలంగాణ రాష్ర్టానికి వ్యతిరేకమైన బడ్జెట్‌గా ఉందన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 10 జరిగే నిరసన ప్రదర్శనలు, ధర్నాల్లో ప్రజలు, ప్రజాతంత్రవాదులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు భాస్కర్, సీహెచ్. కృష్ణయ్య, సీహెచ్ మల్లేశం, సంధ్య, కనకయ్య, శాంతికుమార్, రాజు, శ్రీనివాస్, మూర్తి. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద గుప్తా తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 7లక్షల చెక్కును బాధితులు బచ్చు రాజు, ప్రకాశ్‌లకు ఆదివారం ఆయన అందజేశారు. బొగ్గారపు శరత్‌చంద్ర, కోతినర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి



ఉప్పల్, ఫిబ్రవరి 9 : ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శృతిలయ డాన్స్ అకాడమీ గురువు మంజుమోహిని శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. కళింగ నర్తన, నాట్య హెల్త్, కొలువై ఉన్నాడే, జయ జయ దుర్గే, మూషిక వాహన, రామాయణ శబ్దం, భో శంభో, తిల్లాన, బ్రహ్మమొక్కటే, వినాయక కౌతం కొలువైతివారంగా సాయి, నమశ్శివాయతే, బ్రహ్మాంజలి, అర్ధనారీశ్వరం, భామాకలాపం, బృందావన నిలయే, ఒకపరి కొకపరి, దశావతారం, జనుత శబ్దం మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించారు .

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE NALGONDA DISTRICT AT NALGONDA**
I.A.No. 47 of 2025
in
I.A.No.130 of 2022
in
O.S.No.276 of 2019
Between:
P.Shivakumar Goud ...Petitioner/Plaintiff
AND
Mr.B.Sharma @ Bhanwar Lal Byas & Others ...Respondents/Defendants
To
Mr.Vaddepally Srishailam, S/o.V. Venkatesham, aged about 48 years, Occ: Business, R/o. Plot Nos. 77 & 78, Vinayakanagar, Hayathnagar, Hyderabad - 500070, K.V. Ranga Reddy District (Proposed Defendant) Please take notice that the Plaintiff filed the above suit for specific performance of the Agreement of Sale and filed a Petition to implead you as the Defendant and since the Summons could not be served on you, the Hon'ble Court posted the matter to 17-02-2025 for your appearance and you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through an Advocate to defend the matter, if any, at 10.30 a.m. on 17.02.2025, failing which the matter will be heard and decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
**P.MUNIKRISHNA REDDY,** ADVOCATE,
Flat No.D-103 Banjara Kiran Apartments,
Road No.12, Banjara Hills,
Hyderabad 500 034, Ph: 9491548299